
సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 12 । మే । 2024



భూమికి భద్రత.. యజమానికి భరోసా 10లో



తస్మాత్.. జాగ్రత్త! 10లో



భీమిలిలో 'గంటా' పంపకాల జాతర 8లో

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేత
- సిబ్బంది, మెటీరియల్ తరలింపునకు 700 వాహనాలు
- పోలింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లకు అనుమతి లేదు
- జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జున వెల్లడి



మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున, చిత్రంలో సీపీ రవిశంకర్

జిల్లాలో మొత్తం ఓటర్లు	20,12,373
జిల్లాలో పోలింగ్ కేంద్రాలు	1,991
విధుల్లో పాల్గొనే సిబ్బంది	13,069
పోస్టల్ బ్యాలెట్ వినియోగం:	20,998 మంది
ఓటర్ స్లిప్పుల పంపిణీ	94.36 శాతం

మహారాణిపేట : సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికలకు జిల్లాలో 1991 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 20,12,373 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో పోలీస్ కమిషనర్ రవిశంకర్‌తో కలిసి విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు 13,069 మంది అధికారులను, సిబ్బందిని కేటాయించామని వివరించారు. అందులో 2,183 మంది పీవోలు, 2,192 మంది ఏపీవోలు, 8,694 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. అలాగే పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 22 మంది ఏఆర్వోలు, 21 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 94.36 శాతం ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 20,998 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా 144 సెక్షన్ విధిస్తామని చెప్పారు.

ఏడు డిస్ట్రిబ్యూషన్, ఏడు రిసెప్షన్ కేంద్రాలు

పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేందుకు ఏడు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఏడు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 12వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వద్ద పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేస్తారని చెప్పారు. అలాగే 13వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ సిబ్బంది నుంచి రిసెప్షన్ కేంద్రం వద్ద మెటీరియల్ స్వీకరిస్తారని పేర్కొన్నారు. మెటీరియల్‌ను, సిబ్బందిని తరలించేందుకు అనువుగా సుమారు 700 వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

11 మోడల్ పోలింగ్ కేంద్రాలు

అన్ని నియోజకవర్గాలకు కలిపి 9,627 బ్యాలెట్ యూనిట్లను, 4,681 కంట్రోల్ యూనిట్లను, 5,040 వీవీప్యాట్లను అందజేశామని పేర్కొన్నారు. 1,457 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 11 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళల చేత నిర్వహించేవి ఏడు, యువత ఆధ్వర్యంలో నిర్వహించేవి రెండు, దివ్యాంగుల ఆధ్వర్యంలో సాగేవి రెండు పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం వెయ్యి వీల్ ఛైర్లు సమకూర్చామన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు సహాయం అందించేందుకు

– మిగతా 8లో



ష్.. గప్ చుప్

- మూగబోయిన మైకులు
- చివరి రోజు చెమటోడ్చిన అభ్యర్థులు

సాక్షి, విశాఖపట్నం: ఎన్నికల ప్రచార పర్వానికి శనివారం సాయంత్రం ఆరు గంటలతో తెరపడింది. పార్టీల అభ్యర్థుల రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు, సభలు, ర్యాలీలతో చివరి రోజున ప్రచారం హోరెత్తిపోయింది. ఉదయం నుంచి ఊదరగొట్టిన మైకులన్నీ సాయంత్రం ఒక్కసారిగా ఆగిపోయాయి. సుమారు రెండు నెలల పాటు వేల కిలోమీటర్లు తిరిగిన ప్రచార రథాలు కార్యాలయాలకు చేరాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు హోరాహోరీగా తలపడ్డారు. ప్రచారంలో అందరి కంటే ముందున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులు చివరి రోజు భారీ ర్యాలీలతో తమ ప్రచారానికి తెరదించారు. పలు చోట్ల వేలాది బైకులతో భారీ ర్యాలీలు చేశారు. ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ.. ప్రచారం సాగించారు. ఇక పోలింగ్‌కు ఒకరోజే సమయం ఉండడంతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఓటర్లను ప్రలోభపెడుతూ అన్ని అడ్డదారులూ తొక్కుతున్నారు.

13న వేతనంతో కూడిన సెలవు

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికలు జరిగే ఈ నెల 13న వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఈ మేరకు కార్మిక శాఖకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఆ రోజు అందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సంస్థలు ఉద్యోగులకు, కార్మికులకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు.

- సీతంపేట: కార్మికశాఖ ఏపీ దుకాణాలు, సంస్థల చట్టం 1988 ప్రకారం ఈ నెల 13న దుకాణాలు, సంస్థలకు పెయిడ్ హాలీడే ప్రకటించినట్టు కార్మికశాఖ ఉప కమిషనర్ ఎం.సునీత ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక శాఖ ఆదేశాలను ఉల్లంఘిస్తే ఆయా సంస్థల యజమానులు జరిమానాతో పాటు శిక్షార్హులని పేర్కొన్నారు.

నాడు చెప్పుతో కొట్టి..

నేడు 'కాపు' కాస్తానంటూ కాకమ్మ కబుర్లు!

- గంటా రాయబారంతో మెత్తబరిచేందుకు యత్నాలు
- తన సీటు కోసం మా ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు: అనితతోపాటు గంటాపైనా రగిలిపోతున్న కాపులు
- అసలు గంటా కాపు కాదంటూ విమర్శలు
- వైఎస్సార్‌సీపీకే కాపునాడు మద్దతు



సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో టీడీపీ పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి అనిత కాపులతో వ్యవహరించిన తీరును... కాపు నేతలు ఇప్పుడు గుర్తుచేసుకుంటున్నారు. నాడు చెప్పుతో కొట్టి కేసులు పెట్టి వేధించిన అనిత... ఇప్పుడు ఓట్లు కావాలంటూ పైరవీలు చేస్తుండటం విమర్శలపాలవుతోంది. తమ సొంత సామాజికవర్గాన్ని వేధించిన అనితకు మద్దతుగా భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నియోజకవర్గానికి వచ్చి సర్దిచెప్పేందుకు ప్రయత్నించడంపై ఆ వర్గాలు మండిపడుతున్నాయి. అనితను వ్యతిరేకించినందుకు ఏకంగా పార్టీ నుంచి కొద్దిమంది నేతలు సస్పెండ్ అయ్యారు. తమ వెనుక ఉండి నడిపించిన గంటా... తీరా తన సీటు కోసం తమ ఆత్మాభిమానాన్ని దెబ్బతీసేలా మళ్లీ అనితకు మద్దతివ్వాలంటూ పాయకరావుపేట నియోజకవర్గానికి వచ్చి మరీ చెప్పడాన్ని కాపులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో అసలు గంటా కాపు కాదని కాపునాడు తీవ్రంగా విమర్శలు చేసింది. కాపు సామాజికవర్గానికి పెద్ద ఎత్తున సీట్లు ఇచ్చిన వైఎస్సార్‌సీపీకే తమ మద్దతని స్పష్టంగా ప్రకటించింది. మొత్తంగా

– మిగతా 8లో

మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి



ర్యాండమైజేషన్‌లో పాల్గొన్న కలెక్టర్ మల్లికార్జున, సీపీ రవిశంకర్, పోలీసు, వ్యయ పరిశీలకులు

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. సాధారణ, పోలీసు, వ్యయ పరిశీలకుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఈ ప్రక్రియను పూర్తి చేశారు. 13,069 మందిని పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించారు. మైక్రో అబ్జర్వర్లను కూడా పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్రియలో పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకుడు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకుడు అమిత్ కుమార్, ఎస్.కోట, పశ్చిమ, గాజువాక నియోజకవర్గాల సాధారణ పరిశీలకుడు సీతారామ్ జాట్, పోలీసు కమిషనర్ డాక్టర్ రవిశంకర్, జేసీ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

నాడు చెప్పుతో కొట్టి..

7వ పేజీ తరువాయి

తమ సామాజికవర్గాన్ని తీవ్రంగా అవమానించిన అనితతోపాటు ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టిన గంటాకూ తమ దెబ్బ రుచి చూపిస్తామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అనిత బాధితులెందరో...!

ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనిత నియోజకవర్గంలోని నేతలందరిపైనా అధికారం చెలాయించారు. కాపు నేతలపై మరింత కక్షపూరితంగా వ్యవహరించారు. ఏకంగా కాపు నేతలను చెప్పుతో కొట్టడమే కాకుండా కేసులు బనాయించి మరీ వేధించారు. కాపుల మద్దతుతో 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన వంగలపూడి అనిత మంగవరం గ్రామానికి చెందిన ఒక కాపు యువకుడ్ని నడిరోడ్డుపై చెప్పుతో కొట్టారు. తనపై తప్పుగా వ్యాఖ్యలు చేశాడన్న ఆగ్రహంతో చెప్పుతో కొట్టి కాపు జాతిని ఘోరంగా అవమానించారు. మహిళా ఎమ్మెల్యేను కించపరిచే విధంగా మాట్లాడటం తప్పే కానీ.. పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదా ఆ సామాజిక వర్గం పెద్దల సమక్షంలో మందలించడం దీనికి పరిష్కారం. ఇవేమీ చేయకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేనన్న అహంకారంతో వ్యవహరించారు. చెప్పుతో కొట్టిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా అప్పట్లో పెద్ద సంచలనం అయింది. అదే విధంగా ఆనాడు ఆమె గెలుపులో కీలక పాత్ర పోషించిన కాపు సామాజికవర్గానికి చెందిన జనసేన సీనియర్ నేత గెద్దం బుజ్జిపై అత్యాచారం కేసు పెట్టించింది. అతన్ని అరెస్టు చేయించడానికి తన అధికారాన్ని అంతా ఉపయోగించింది. బుజ్జికి చెందిన భూములపై సిట్‌కు ఫిర్యాదు చేసింది. అప్పట్లో మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు బుజ్జికి అండగా నిలబడటంతో ఆయన అరెస్టు నుంచి బయటపడ్డారు. తన గెలుపునకు సహకరించిన మరో కాపు నేత తోట నగేష్ పట్ల కూడా ఆమె నిర్లక్ష్య వైఖరి అవలంబించింది. అనిత ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఈ ఇద్దరు నేతలు తీవ్ర అవమానాలను ఎదుర్కొన్నారు. అలాగే పట్టణానికి చెందిన మరో ఇద్దరు కాపు టీడీపీ నాయకులు గొర్లె రాజబాబు, మజ్జూరి నారాయణరావుల పట్ల కూడా అనిత కక్షసాధింపు చర్యలకు పాల్పడింది. ఈ ఇద్దరు నాయకులు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో సన్నిహితంగా ఉండటం, వారు వేసిన ఫ్లెక్సీలో తన ఫొటో లేదన్న కారణంగా వారిద్దరినీ గత ఏడాది పార్టీ నుంచి సస్పెండ్ చేయించింది.

గంటా మధ్యవర్తిత్వంపై కాపుల్లో ఆగ్రహం

అనిత చేతిలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్న గెద్దం బుజ్జి పలుసార్లు జనసేన సమావేశాలు ఏర్పాటు చేసి అనితకు మద్దతు ఇచ్చే ప్రసక్తి లేదని, ఓడించి తీరుతామంటూ గతంలో ప్రకటనలు చేశారు. కాపులను చెప్పుతో కొట్టి... తమ నేతపై రేప్ కేసు పెట్టిందని పదే పదే బుజ్జి అనుచరులు గుర్తు చేసుకుంటున్నారు. బుజ్జి మెత్తబడడాన్ని కూడా ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. తోట నగేష్ జనసేనలో చేరి అనితకు మద్దతుగా ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం పట్ల కూడా కాపు సామాజికవర్గంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మొన్నటివరకు గంటా వర్గంగా ముద్రపడి... అనితను తీవ్రంగా వ్యతిరేకించిన గొర్లె రాజబాబు, నారాయణరావులు ఏకంగా పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. అయితే గంటా వీరి మధ్య రాజీ కుదిర్చారు. 'నీకు సీటు ఇవ్వాలంటే పాయకరావుపేటలో నీ వర్గాన్ని అనితకు మద్దతు ఇచ్చేలా చేయాల్సిందే'నంటూ చంద్రబాబు నుంచి గంటాకు ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తన స్వార్థం కోసం తనను నమ్ముకున్న వారి మనోభావాలను సైతం పట్టించుకోకుండా గంటా వ్యవహరించాడంటూ ఆ సామాజికవర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మరోవైపు గంటాది అసలు కాపు సామాజికవర్గమేనా అని కాపునాడు నేతలు నేరుగా ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు అత్యధిక సీట్లను కేటాయించిన వైఎస్సార్ సీపీకి మద్దతిస్తామని స్పష్టంగా పేర్కొన్నారు.

భీమిలిలో 'గంటా' పంపకాల జాతర

- పబ్లిక్‌గానే మద్యం, డబ్బుల పంపిణీ
- ఓట్లు వేయించుకుని మరీ అందజేత
- కన్నెత్తి చూడని ఎన్నికల అధికారులు



చిట్టివలస కార్మిక వాడలో పంపిణీ చేసిన మద్యం



చిట్టివలస వాణీ విద్యానికేతన్ వెనుక పరదాల కింద ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

తగరపువలస: భీమిలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అనుచరులు బరితెగించారు. అందరూ చూస్తుండగానే శనివారం రోడ్ల పక్కన, విద్యా సంస్థల పక్కన ప్రత్యేకంగా పరదాలు వేసి ఓటర్లకు మద్యం, డబ్బులు పంపిణీ చేశారు. తాము ఎంపిక చేసిన స్థావరాలు, ఇళ్లకు ఓటర్లను రప్పించుకుని.. ఒట్టు వేయించుకుని మరీ ఓటుకు రూ.1000 వంతున అందించారు. కొందరు మధ్యవర్తులు పదుల సంఖ్యలో ఓటర్లను పిలిపించుకుని.. వారికి డబ్బులు ఇచ్చిన తర్వాత మరొక బ్యాచ్.. ఇలా ఉదయం నుంచి సాయంత్రం వరకు తెగించి డబ్బులు, మద్యం పంపిణీ చేశారు. చిట్టివలస వాణీ స్కూల్ వెనుక భాగం, జ్యూట్‌మిల్లు రోడ్డులోని అమూల్ ఐస్‌క్రీమ్ పార్లర్ ఎదురుగా ఇంట్లో, సప్తగిరి థియేటర్ రోడ్డులోని సెలూన్, పాత లోకల్ ఆఫీసు వీధి, రామన్నపేట, బాలాజీనగర్, అంబేడ్కర్ స్కూల్ పరిసరాలు, జ్యూట్‌మిల్లు రామాలయం చెట్ల కింద, రాజవీధిలో బరితెగించి మద్యం, డబ్బులు పంపిణీ చేశారు.

ల్యాండ్ టైట్లింగ్‌పై చంద్రబాబు అండ్ కో కుట్ర



సమావేశంలో మాట్లాడుతున్న పాకా సత్యనారాయణ

డాబాగార్డెన్స్: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై చంద్రబాబు, పచ్చమీడియా, పవన్‌కల్యాణ్ దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. ఏ పార్టీ అయితే ల్యాండ్ టైట్లింగ్ తీసుకువచ్చిందో వారే కూటమిగా ఏర్పడి నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవపట్టించేలా చంద్రబాబు బ్యాచ్ కుట్రపన్నుతోందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా దేశ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిందని, ఆ సమయంలో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఎక్కడా ఆపకుండా అమలు చేశారన్నారు. వలంటీర్ల ద్వారా మెరుగైన సేవలందించారన్నారు. అన్నివర్గాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మేలు జరిగిందన్నారు. పొరపాటున చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు ఓటు వేస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. సమావేశంలో బిషప్ బి.రాజు, భరద్వాజ్, లీగల్ సెల్ ప్రతినిధి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

7వ పేజీ తరువాయి

సుమారు 600 మంది ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, విశ్రాంత అధికారులను సేవకులుగా వినియోగించుకోనున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం ఎండ వేడిమి తగలకుండా షామియానాలు, తాగునీరు, బయోటాయిలెట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు :

సార్వత్రిక ఎన్నికల పర్యవేక్షణ నిమిత్తం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. డిప్యూటీ కలెక్టర్, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో 24/7 కంట్రోల్ రూమ్ సేవలు అందుతాయన్నారు. ప్రజలు 0891- 2590100 నంబర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ 1950 ద్వారా సంప్రదించవచ్చని సూచించారు.

3 వేల మందితో పటిష్ట బందోబస్తు : పోలీసు కమిషనర్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పోలీసు విభాగం తరఫున పటిష్ట ఏర్పాట్లు చేశామని నగర పోలీసు కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సుమారు 3 వేల మందిని నియమించామన్నారు. పది సీఆర్పీఎఫ్ బలగాలు, ఒక ఏపీఎస్పీ క్యాంప్ అందుబాటులో ఉంటాయన్నారు. వీరితోపాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, విశ్రాంత ఆర్మీ, విశ్రాంత పోలీసు అధికారులు 962 మందిని సేవకులుగా వినియోగిస్తున్నామన్నారు. 476 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 5,290 మందిపై బైండోవర్ కేసులను పెట్టామన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు గాను స్ట్రైకింగ్ ఫోర్స్ అందుబాటులో ఉంటాయన్నారు. మొత్తం 194 రూట్ మొబైల్స్ అందుబాటులో ఉంచామన్నారు. పోలింగ్ ఏజెంట్లు, సిబ్బందితోపాటు ఓటర్లు కూడా పోలింగ్ కేంద్రం లోపలికి సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హోటళ్లు, లాడ్జిలు, ఫంక్షన్ హాళ్లలో ముందస్తు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో డీఆర్‌వో కె.మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


విశాఖ తూర్పులో.. వెలగపూడి అనుచరులు



ఇళ్లకు వెళ్లి డబ్బు పంపిణీ చేస్తున్న వెలగపూడి అనుచరులు

విశాఖపట్నం: విశాఖ తూర్పు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు అనుచరులు పట్టపగలే ఓటర్లకు యథేచ్ఛగా డబ్బులు పంపిణీ చేశారు. 20వ వార్డులో ఓ వ్యక్తి ఇంటి వద్ద బండిపై ఉండగా.. మరో వ్యక్తి ఇంట్లోకి వెళ్లి ఓటర్లకు డబ్బులు అందజేశాడు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి యథేచ్ఛగా డబ్బులు పంచడంపై పలువురు మండిపడుతున్నారు.

ఫోకస్



భూమికి భద్రత.. యజమానికి భరోసా

చంద్రబాబు.. అబద్ధాలకు బ్రాండ్.. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పడం.. దానికి పచ్చ మీడియా చంద్రబాబు చెప్పింది నిజమేనంటూ కథనాలు రాయడం ఇదంతా ఓ స్క్రిప్ట్ ప్రకారం జరుగుతున్న కుట్ర. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు ఈనాటివి కావు. సోషల్ మీడియా లేని కాలంలో పత్రికలు, వార్తా చానళ్లనే ప్రజలు ఎక్కువగా విశ్వసించేవారు. అందుకే చంద్రబాబు రాజకీయాల్లోకి అడుగుపెట్టగానే మీడియా సంస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నాడు. విజనరీ లీడర్‌నని ప్రజలను చంద్రబాబు గుడ్డిగా నమ్మించాడు. అన్ని రోజులు మనవి కావు. వాస్తవాలు చెప్పే మీడియా ఒకటుంటుందని పాపం చంద్రబాబు కలలో కూడా ఊహించి ఉండడు. అందుకే చంద్రబాబు చెప్పే శ్రీరంగనీతులను ప్రజలు ఇప్పుడు విశ్వసించడం లేదు. అయినప్పటికీ నరనరాల్లో కాలకూట విషయం నింపుకున్న చంద్రబాబు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూనే ఉన్నాడు. తాజాగా 'ల్యాండ్ టైట్లింగ్ 'యాక్ట్ విషయంలో చంద్రబాబు, పచ్చ మీడియా దుష్ప్రచారానికి తెర తీసింది.

- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై పరాకాష్టకు చేరిన పచ్చ పైత్యం
- ప్రజలను గందరగోళానికి గురి చేసేలా చంద్రబాబు కుట్రలు
- పొగిడిన నోళ్లతోనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై నిస్సిగ్గుగా దుష్ప్రచారం
- చంద్రబాబును గద్దెనెక్కించడానికి పచ్చ పత్రికల తప్పుడు కథనాలు
- చట్టంతో పక్కాగా భూ హక్కులు అంటున్న న్యాయ నిపుణులు
- భూ వివాదాలకు చెక్.. భూ యజమానులకు రక్షణ, బీమా..

విశాఖ సిటీ/విశాఖ లీగల్:

భూములకు రిజిస్ట్రేషన్లు చేసి దాక్యుమెంట్లు యజమానులకు ఇవ్వరా? తెల్ల కాగితాలపై రిజిస్ట్రేషన్లు చేసేస్తారా? ప్రజల ఆస్తులను ప్రభుత్వం కాజేస్తుందా? 'ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్' విషయంలో చంద్రబాబు, పచ్చ మీడియా ఈ తరహా దుష్ప్రచారాన్ని ఎందుకు చేస్తోంది? నిజం గడప దాటే లోపే అబద్ధం ఊరంతా చుట్టేస్తుందన్న నానుడిని చంద్రబాబు అండ్ కో బాగా వంటపట్టించుకుంది. ఒక అబద్ధాన్ని పదే పదే జనాలపై రుద్దితే.. నిజమనుకుంటారని పచ్చ మీడియా నిస్సిగ్గుగా విషపు రాతలతో అసలు వాస్తవాన్ని సమాధి చేస్తోంది. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా రైతుల భూములకు భద్రత అని నాలుగు నెలల కిందటే ప్రశంసిస్తూ చానళ్లలో ప్రసారం చేసిన పచ్చ మీడియాకు.. ఈ యాక్ట్ రైతులకు వరమంటూ అసెంబ్లీ సాక్షిగా అభివర్ణించిన టీడీపీ ఎమ్మెల్యేలకు.. ఎన్నికల దగ్గర పడే సరికి ఎందుకు అక్రమమైన చట్టంగా మారిపోయిందన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎన్నికల్లో నేరుగా ఢీ కొట్టలేక.. ఏడు పదుల వయసులో చంద్రబాబు పచ్చి అబద్ధాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించి.. మోసం చేసి అధికారంలోకి రావాలని కుట్ర చేస్తున్నారు. చంద్రబాబును గద్దెనెక్కించడానికి పచ్చ పత్రికలు, మీడియా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై తప్పుడు కథనాలు రాస్తూ.. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి.. ప్రభుత్వంపై బురదజల్లుతున్నాయి. అయితే ఈ కొత్త చట్టం అమల్లోకి వస్తే భూ యజమానులకు పూర్తి రక్షణ లభిస్తుందని న్యాయవాదులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూ యజమానులకు జరిగే మేలేంటి? ప్రతి పక్షాల ప్రచారంలో నిజమెంత? న్యాయవాదులు ఏం చెబుతున్నారో? చూద్దాం..

పక్కా భూ హక్కులు కల్పించడానికే చట్టం

జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూమితో పాటు ఇంకా చాలా రకాల భూములు ఉన్నాయి. అయితే వాటికి సంబంధించి పదుల సంఖ్యలో రికార్డులు ఉన్నాయి. అవి కూడా ఎప్పుడో బ్రిటిష్ కాలానికి సంబంధించినవి. గ్రామాల్లో భూ వివాదాలు చోటు చేసుకుంటే.. 90 శాతం మంది ప్రజలు వాటిని స్థానికంగానే పరిష్కరించుకుంటారు. ఎందుకంటే భూ వివాద కేసులపై కోర్టుకు వెళ్తే ఏళ్ల తరబడి న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుందని భయం. ఆ లోపు ఆ భూమి ఎవరికీ హక్కు లేకుండా.. ఉన్న ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుందని భావిస్తుంటారు. సరైన రికార్డు లేకపోవడం, ఉన్న రికార్డులు తప్పుల తడకలుగా ఉండడంతో కోర్టులో ఏళ్ల తరబడి కేసులు సాగుతున్నాయి. వాటిని పరిష్కరించి భూ యజమానికి ఆ భూమిపై పక్కా యాజమాన్యపు హక్కు కల్పించి, వారి వారసులకు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయడమే ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ముఖ్య ఉద్దేశం. అలాగే అసలు ఎంత భూమి సాగులో ఉంది? వ్యవసాయేతర భూమి ఎంత ఉంది? ఎవరి ఆధీనంలో ఉంది? అనే విషయాలు టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.

భూ యజమానులకు భరోసా

- ప్రస్తుతం ఉన్న రికార్డుల్లో భూమి మన పేరున ఉన్నా.. వేరే వ్యక్తులు ఆ భూమి తమదేనని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. కానీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లోకి వస్తే భూమి యజమానులకు అలాంటి తలనొప్పి ఉండదు.
- ఎవరు పడితే వారు.. ఇది నా భూమి అని యాజమానులపై కేసులు వేసే అవకాశం ఉండదు.
- భూముల లెక్కలు తేల్చిన తర్వాత.. ఎలాంటి వివాదం లేని భూములను టైటిల్ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు.
- వివాదాల్లో ఉన్న భూమి వివరాలను ఓ ప్రత్యేక రిజిస్టర్‌లో పొందుపరుస్తారు.
- ఆ వివాదాలను పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఒక ట్రిబ్యునల్, రాష్ట్ర స్థాయిలో మరో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తారు.
- రాష్ట్ర ట్రిబ్యునల్ తీర్పు మీద అభ్యంతరాలు ఉంటే హైకోర్టును కూడా ఆశ్రయించే అవకాశం కల్పిస్తోంది ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.
- ఈ చట్టం ప్రకారం భూ యజమానిని ఒకసారి నిర్ధారిస్తే అదే ఫైనల్ అవుతుంది.
- భవిష్యత్తులో అధికార బలంతో, రాజకీయ నాయకుల అండతో ఎవరూ కూడా భూమిని కబ్జా చేసే అవకాశం కానీ, భూమి తమదే అని కోర్టుకు వెళ్లే పరిస్థితి కానీ ఉండదు.

90 శాతం భూ వివాదాలకు చెక్

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ల్యాండ్ టైట్లింగ్ చట్టంతో భూ యజమానులకు భరోసా దక్కనుందని న్యాయ నిపుణులు తేల్చి చెబుతున్నారు. ఈ చట్టం అమలైతే భూ వివాదాలు 90 శాతం మేర కనుమరుగవుతాయని అంటున్నారు. టైటిల్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిస్తుంది. ప్రస్తుతం రికార్డులో ఉన్న వివరాలకు ప్రభుత్వ గ్యారెంటీ లేదు. 1బీలో ఉన్నా, అడంగల్‌లో ఉన్నా, ఆర్ఎస్ఆర్‌లో ఉన్నా ప్రభుత్వ గ్యారెంటీ ఉండదు. సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పుల్లో.. రెవెన్యూ రికార్డుల్లో పేరున్నంత మాత్రాన అతను భూ యజమాని కాదని, రెవెన్యూ రికార్డులు యాజమాన్య హక్కులకు సాక్ష్యంగా పనికి రావని స్పష్టం చేసింది. టైట్లింగ్ చట్టం కింద రూపొందిన రిజిస్టర్ ప్రకారం ప్రిజంప్టివ్ రికార్డు వ్యవస్థ స్థానంలో టైటిల్ గ్యారెంటీ వ్యవస్థ వస్తుంది.

భూ యజమానులకు బీమా

ఒకసారి టైటిల్ రిజిస్టర్‌లో పేరు వచ్చిన తర్వాత ఏదైనా నష్టం జరిగిందని భూ యజమాని నిరూపించుకోగలిగితే బీమా సైతం ఇస్తారు. భూమి హక్కులకు ఇబ్బంది కలిగితే టైటిల్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా తెలిపారు. పైగా భూముల రిజిస్ట్రేషన్ జరుగుతున్నప్పుడే టైటిల్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. అమ్మేవాడికి టైటిల్ ఉంటేనే కొనేవాడికి వస్తుంది. దీనివల్ల మోసం జరగడానికి వీలు లేకుండా పోతుంది. భూ యజమానులకు పూర్తి రక్షణ కల్పించే ఇంత పకడ్బందీ చట్టంపై జరుగుతున్న ప్రచారాన్ని న్యాయ నిపుణులు కూడా తప్పుపడుతున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే అమలు

ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను అన్ని గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు అనేక దఫాలుగా తేల్చి చెప్పారు. ప్రస్తుతం సమగ్ర భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి.. అందులో ఎటువంటి అభ్యంతరాలు లేవని నిర్ధారించిన తరువాతే.. ఆ గ్రామస్తుల నిర్ణయం మేరకు ఆ గ్రామాన్ని చట్ట పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అయినప్పటికీ చంద్రబాబు, పచ్చ పత్రికలు, మీడియా ఈ చట్టంపై ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయి. రాజకీయ లబ్ధి కోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి అధికారంలోకి రావాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఒకే టైటిల్ రిజిస్టర్

భూమి హక్కులకు సంబంధించి ప్రస్తుతం 30కి పైగా రికార్డులున్నాయి. గ్రామ స్థాయిలో 1బీ, అసైన్‌మెంట్, ఇనాం వంటి 11 రిజిస్టర్లు ఉన్నాయి. కలెక్టర్ కార్యాలయంలో కొన్ని, సర్వే కార్యాలయంలో మరికొన్ని, సబ్ రిజిస్ట్రార్, పంచాయతీ, మున్సిపాలిటీ కార్యాలయాల్లో భూములకు సంబంధించి వివిధ రికార్డులను నిర్వహిస్తున్నారు. అటవీ, దేవదాయ, వక్ఫ్ వంటి పలు శాఖల్లోనూ భూముల రికార్డులు ఉన్నాయి. ఇన్ని రికార్డులు ఉన్నా, చట్టపరంగా ఏదీ కూడా తుది రికార్డు కాదు. ఈ రికార్డుల్లో పేరున్నా.. వేరే వాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. ఈ సమస్యకు కొత్త చట్టంలో చక్కని పరిష్కారం చూపనుంది ప్రభుత్వం. వాస్తవానికి ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలైతే అన్ని రకాల భూముల రికార్డుల స్థానంలో ఒకే ఒక టైటిల్ రిజిస్టర్ రానుంది. వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమితో పాటు ఆ భూమి ఏ శాఖ పరిధిలోనిదైనా, ఏ వ్యక్తిదైనా, ఏ భూమైనా సరే దాని హక్కుదారు ఎవరనేది.. ఒకే రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఇప్పటివరకు వేర్వేరు రికార్డుల్లో ఉన్న పేర్లలో వ్యత్యాసాలు, తేడాలు, తప్పులు, ఇతర సమస్యలన్నీ కొత్త చట్టం ద్వారా పరిష్కారమవుతాయి. ఎటువంటి అభ్యంతరాలు లేని పేర్లే టైటిల్ రిజిస్టర్‌లో ఉంటాయి.

కేంద్ర ప్రభుత్వ సూచనలతో చట్టం

నీతి ఆయోగ్ ప్రతిపాదనతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తెరపైకి వచ్చింది. ఈ చట్టం తేవాలని అన్ని రాష్ట్రాలకూ చాలా ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తూ వచ్చింది. కేంద్రం సూచనలతో ఈ చట్టం రూపుదిద్దుకున్నా.. ఇంకా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించి ఆమోదం కోసం కేంద్రానికి పంపించింది. అయితే కేంద్రం పలు సందేహాలను లేవనెత్తగా వాటిని రాష్ట్ర ప్రభుత్వం నివృత్తి చేసి మరోసారి కేంద్రం ఆమోదానికి పంపించింది.

చట్టం గురించి తెలుసుకుని మాట్లాడాలి



ప్రజల దగ్గర మాట్లాడే ముందు చట్టం పూర్వాపరాలు తెలుసుకోవాలి. భూ పరిరక్షణ చట్టం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నీతి ఆయోగ్ ప్రతిపాదించింది. రైతుల భూముల హక్కులు, భూ హక్కు పత్రాలు ప్రభుత్వం చేతికి వెళ్లిపోతాయన్నది తప్పుడు ప్రచారం. ఈ చట్టం ద్వారా భూ వివాదాలకు అవకాశం ఉండదు. భూ యజమానులకు భరోసా ఉంటుంది. ప్రస్తుతం ఈ చట్టం అమలులో లేదు. అమలుకు కనీసం మూడేళ్ల సమయం పట్టే అవకాశముంది.

- సిస్లా శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది

చంద్రబాబు వ్యాఖ్యలు చట్ట విరుద్ధం



చట్టంగా రూపొందించకముందే చంద్రబాబు వ్యాఖ్యలు చట్ట విరుద్ధం. అసలు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఇంకా అమల్లోకే రాలేదు. ఎవరి భూ హక్కు పత్రాలు ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకోవడం జరగదు. చట్ట పరిధిలో లేని అంశాలపై మాట్లాడుతున్న వ్యక్తులు వాస్తవాలను తెలుసుకోవాలి. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో గందరగోళం సృష్టించ కూడదు. రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రభుత్వం దగ్గర ఉంటాయంటే ఎవరూ నమ్మరు.

- రాచకొండ ఉమా శాస్త్రి, సీనియర్ న్యాయవాది

ఇది ముసాయిదా మాత్రమే..



ఈ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ కేంద్రం ప్రతిపాదించింది. ఇంకా చట్ట రూపం దాల్చలేదు. కేవలం ముసాయిదా మాత్రమే సిద్ధమైంది. ఈ చట్టంపై పలువురు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తి అసత్యాలు. కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. భూములను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రిజిస్ట్రేషన్ పత్రాలు భూ యజమానుల వద్దే ఉంటాయి. ఈ చట్టంతో వివాదాలు లేని భూ హక్కులు లభిస్తాయి.

- టి.ఎస్.డి.శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది

ప్రజల కోసమే..



ఈ చట్టం నూటికి నూరు శాతం ప్రజల కోసం పనిచేసేది. ఎందరో మేధావులు, న్యాయ నిపుణులు పర్యవేక్షణలో ఈ చట్టం వచ్చింది. ఈ చట్ట పరిధిలోని కేసులు విచారణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తారు. పూర్తిస్థాయిలో పనిచేయడానికి కనీసం మూడు నాలుగేళ్ల పడుతుంది. ఈ చట్టం ముఖ్య ఉద్దేశం ఒక పేద వ్యక్తి తన భూహక్కును పరిరక్షించుకోవడం. ఇందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది.

- ఆకెళ్ల రమణమూర్తి, ప్రముఖ న్యాయవాది, భూ సవరణ చట్టం నిపుణులు

సవరణకు ట్రిబ్యునల్స్ ఏర్పాటు



ఈ చట్టం శత శాతం ప్రజల మేలుకోరేదే.. ఇందులో ఏ విధమైన దాపరికం లేదు. ప్రతిపక్షాల వ్యాఖ్యలు అవాస్తవాలు. ప్రజల భూములను తీసుకునే హక్కు ఎవరికీ లేదు. ఏవైనా అవకతవకలు కానీ మార్పులు కానీ ఉంటే సవరించుకునేందుకు ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తారు. ప్రతి వ్యక్తి తమ అభ్యంతరాలను ప్రభుత్వానికి నివేదించుకోవచ్చు. గతంలో భూ కబ్జాలు జరిగితే సన్న కారు పేద మధ్య తరగతి వారు ఏమి చేయలేకపోయారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తవు.

- జి.ప్రేమసాయి, ప్రముఖ న్యాయవాది

భూసమస్యలకు శాశ్వత పరిష్కారం



దేశంలో వందేళ్ల క్రితం చేసిన సర్వే ఆధారంగానే ఈ రోజుకూ భూముల యాజమాన్య హక్కులు నిర్ధారిస్తున్నారు. ఈ క్రమంలో అనేక సమస్యలు తలెత్తి కోర్టుల్లో లక్షలకొద్దీ వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నాయి. రైతులు కోర్టు కేసులతో ఆర్థికంగా చితికిపోతున్నారు. వారందరికీ మంచి చేయాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం రీసర్వే చేపట్టి భూ హక్కుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తోంది. ఈ చట్టం అమల్లోకి వస్తే శతశాతం భూ సమస్యలను అధిగమించవచ్చు.

- కె.సాయిరాం, ప్రముఖ న్యాయవాది, అనకాపల్లి

కోర్టుకెళ్లే అవకాశం కల్పించాలి



పాత భూ రికార్డుల స్థానంలో భూమిపై హక్కులు గల వారి పేరుతో కొత్త రికార్డులను మంజూరు చేసి ఎటువంటి సమస్య వచ్చినా ప్రభుత్వమే భరోసా తీసుకోవడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇది భూహక్కుదారులకు ఎంతో మేలు చేస్తుంది. విప్లవాత్మకమైన నిర్ణయం. అయితే బాధితులు న్యాయం కోసం వారికి అవకాశం ఉన్న కోర్టులో కేసు వేసుకునే సౌకర్యం కల్పించాలి. అప్పుడే పొరపాట్లు సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుంది.

-ఎ.ఎస్.వి.వి.సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది, అనకాపల్లి

ఎన్నో ప్రయోజనాలు



ఏదైనా స్థిరాస్తిపై వివాదం వస్తే కింది స్థాయి కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు 20 నుంచి 30 సంవత్సరాలు తిరగాల్సి వస్తోంది. న్యాయం జరిగేసరికి ఒక తరం భూయజమానులు వృద్ధులు కావడం, కొందరు మరణించడం జరుగుతోంది. తాజా చట్టంతో ప్రజలకు భూమిపై సంపూర్ణ హక్కులు త్వరితగతిన దక్కుతాయి. రకరకాల రికార్డులు కాకుండా ఒకే రెవెన్యూ రికార్డు ఉంటుంది. ఈ తరహా సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుంది.

- ఎస్.వి.ఎ.ప్రసాద్, సీనియర్ న్యాయవాది, యలమంచిలి



తస్మాత్.. జాగ్రత్త!

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్‌కు సమయం ఆసన్నమైంది. ఇప్పటి వరకూ ప్రచారంలో మునిగి తేలిన అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. అందులోనూ తొలిసారి బరిలోకి దిగుతున్న అభ్యర్థులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అయితే, అభ్యర్థులు పోలింగ్ సమయంలో ఏ నిబంధనలు పాటించాలి, అధికారులతో ఎలా మెలగాలి, ఓటర్ల పట్ల ఎలా వ్యవహరించాలి, నిఘా నేత్రాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండటంతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. పోలింగ్ సరళి ఎలా ఉంటుంది.. తదితర అంశాల సమాచారం మీ కోసం...

- సాక్షి, విశాఖపట్నం

పార్టీ కండువాలకు అనుమతి లేదు..



అభ్యర్థులు పార్టీ లేదా ఎన్నికల గుర్తుల బ్యాడ్జీలు పెట్టుకుని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు వీలు లేదు. కండువాలు, బ్యాడ్జీలతో లోపలికి వస్తే ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లుగా భావించి చర్యలు తీసుకుంటారు. అభ్యర్థులకు సంబంధించిన పోలింగ్ ఏజెంట్లకు పాస్‌లు జారీ చేస్తారు. ఆ పాస్‌ల ఆధారంగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి పోలింగ్ సరళి, పోలింగ్ శాతం తెలుసుకోవచ్చు.

గుర్తింపుకార్డు తప్పనిసరి..



పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి. ఓటర్ కార్డు లేకపోతే ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, పాస్‌బుక్ (బ్యాంకు /పోస్టాఫీసు వారు ఫొటోతో జారీ చేసినవి), హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు (కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసింది), డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, స్మార్ట్ కార్డు(కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసింది), పాస్ పోర్ట్, ఫొటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, సర్వీస్ ఐడీ కార్డు, (కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ/ పీఎస్‌యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసినవి), ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డు, యూనిక్ డిసేబిలిటీ ఐడీ కార్డుల్లో ఏదో ఒక దానితో ఓటు వేయవచ్చని కలెక్టర్ మల్లికార్జున సూచించారు. ఓటర్ స్లిప్పులు గుర్తింపు కార్డులు కాదని స్పష్టం చేసింది. అవి కేవలం పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ నంబర్ తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగపడతాయి.

దురుసుగా ప్రవర్తిస్తే...



ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులతో జాగ్రత్తగా ఉండాలి. దురుసుగా ప్రవర్తించరాదు. పోలింగ్ కేంద్రంలోకి చొచ్చుకుపోయి ఓటు వేయకుండా ఓటర్లను అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కేసుల్లో ఇరుక్కోక తప్పదు. శృతిమించితే ఆరు నెలలు జైలు, రూ. రెండు వేలు జరిమానా కూడా విధిస్తారు. ప్రతి ఎన్నికలోనూ కేసు నమోదవుతుంది.

గొడవ పడితే ఇబ్బందే..



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సహనం అవసరం. ఇది కోల్పోతే మూల్యం చెల్లించాల్సిందే. ప్రత్యర్థులు ఎంత రెచ్చగొట్టినా ఓపికతో ఉండడం, గెలుపు ఓటములు ఎలా ఉన్నా శాంతంగా లేకుంటే చిక్కులు తప్పవు. ప్రత్యర్థుల అనధికార కార్యక్రమాలను అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప నేరుగా గొడవ పడకూడదు.

ఎండతో జాగ్రత్త..

- పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు తగినంత మంచి నీరు లేదా ఇతర ద్రవ పదార్థాలు తీసుకోవాలి.
- తప్పకుండా గొడుగు, స్కార్ఫ్, టోపీ వంటివి ఉపయోగించాలి.
- గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, గుండె పోటు/అధిక రక్తపోటు వంటి వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న వారు ఉదయం 10 గంటల్లోపు లేదా సాయంత్రం 3 గంటల తర్వాత పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేలా ప్రణాళిక వేసుకోవాలి.

బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడితే జైలే..

సాధారణ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం లేదా పోలింగ్ సంబంధిత స్థలంలో బలవంతంగా బ్యాలెట్ పేపర్లు, ఓటింగ్ యంత్రాలను చేజిక్కించుకుని స్వాభావిక ఓటింగ్ ప్రక్రియకు అంతరాయం కలిగించడాన్ని బూత్ క్యాప్చరింగ్ నేరంగా పరిగణిస్తారు. అలాగే ఓటర్లను తమ ఓటు హక్కును వినియోగించకుండా అడ్డుకోవడం, బెదిరించడం, లెక్కింపు కేంద్రంలో ఓటింగ్ యంత్రాలను ఎత్తుకుపోవడం, ప్రభుత్వ ఉద్యోగి ఈ పనులను ప్రోత్సహించినా, ఒక అభ్యర్థి గెలుపు కోసం ప్రయత్నించినా కాగ్నిజబుల్ నేరంగా పరిగణిస్తారు. బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడిన వ్యక్తి లేదా వ్యక్తులకు ఏడాది నుంచి మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది. ప్రభుత్వ ఉద్యోగి బూత్ క్యాప్చరింగ్‌కు పాల్పడితే మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించబడుతుంది.

ఓటర్లను తరలించడం నేరమే...




పోలింగ్ రోజున ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు వాహనాల్లో తరలించడం కూడా ఎన్నికల నియమావళి ప్రకారం నేరమే. పోలింగ్ రోజున దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలపై తరలించి ఓటు తమకు అనుకూలంగా వేయించుకోవాలని ప్రయత్నిస్తారు. ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు వేయడానికి రావాలే తప్ప ప్రలోభాలకు గురి చేయరాదు. ఆధారాలతో ఫిర్యాదు చేస్తే అధికారులు కేసు నమోదుచేస్తారు.

పోలింగ్ కేంద్రంలోకి వీరికే అనుమతి



- ప్రిసైడింగ్ అధికారి ఒకసారి ఎంత మంది ఓటర్లను పోలింగ్ బూత్‌లోకి అనుమతిస్తే వారు మాత్రమే లోపలికి రావాల్సి ఉంటుంది.
- పోలింగ్ అధికారులు, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి పోలింగ్ కేంద్రంలోకి అనుమతి ఉంటుంది.
- ఎన్నికల సంఘం అనుమతించిన వ్యక్తులు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లవచ్చు.
- అభ్యర్థులు, వారి ఏజెంట్లు, పోలింగ్ ఏజెంట్లు సంబంధిత గుర్తింపు పత్రాలతో పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించవచ్చు.
- ఓటేయడానికి వచ్చినవారి పిల్లలు, అంధులు, వృద్ధులకు తోడుగా వచ్చినవారు, లేదంటే ఎన్నికల అధికారి సూచించిన సహాయకులు..
- రిటర్నింగ్ అధికారి, ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేక పరిస్థితుల్లో నియమించిన వ్యక్తులు మాత్రమే పోలింగ్ రోజు కేంద్రంలోకి వెళ్లే అవకాశం ఉంటుంది.
- పై నిబంధనలు అతిక్రమించిన వారిపై అధికారులు చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.



ఓటు వేసే ముందు ఒక్క క్షణం





దగా పార్టీలకా.? దశ దిశ మార్చిన ప్రగతి పార్టీకా.?

- 2014 నుంచి 2019 వరకు విశాఖ ప్రతిష్టని దిగజార్చిన టీడీపీ ప్రభుత్వం
- రూ.వేల కోట్ల భూ కుంభకోణాలతో బరి తెగించిన టీడీపీ నాయకులు
- ఐటీ రంగాన్ని నిర్వీర్యం చేసిన చంద్రబాబు ప్రభుత్వం
- సాగరతీరాన్ని చెరబట్టిన గంటా, వెలగపూడి బ్యాచ్

- 2019-24 కాలంలో కొత్త విశాఖను పరిచయం చేసిన సీఎం జగన్
- అన్ని ప్రాంతాలకూ విద్య, వైద్యం చేరువ చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

ఒక వ్యక్తిని అంచనా వేయడానికి అతని వ్యక్తిత్వం, నడవడికే ప్రామాణికం.. అదే లక్షల మంది ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరించే వారిని అంచనా వేయాలంటే.. కచ్చితంగా వారి పనితీరే గీటురాయి.. ఐదేళ్లకోసారి మనల్ని పాలించే ప్రతినిధులను ఎన్నుకునే అధికారాన్ని, హక్కును ఓటు ద్వారా రాజ్యాంగం మనకు ప్రసాదించింది. ఇంతటి శక్తిమంతమైన ఓటు ఆయుధాన్ని ప్రయోగించేందుకు మరోమారు ఓటర్లు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో 2014 నుంచి 2019 వరకు విశాఖ ఎలా ఉంది.. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఎలా మారింది.? అన్నది కచ్చితంగా చర్చనీయాంశమే. మళ్లీ ఎవరిని ఎన్నుకుంటే మన బతుకులు ఇంకా బాగుపడతాయన్నది జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలి. ఈ ఐదేళ్లలో ఏం జరిగిందో మీ కళ్లముందుంచే ప్రయత్నమే ఈ విశ్లేషణ. ఓటు మీది.. నిర్ణయం మీది.. దాని ఫలితమూ మీదే. అందుకే ఆలోచించండి.. వివేచనతో ఓటు వేయండి..

– సాక్షి, విశాఖపట్నం

2014-19

చంద్రబాబు ప్రభుత్వ హయాంలో భూ పరిరక్షణ బదులు భూ భక్షణ జరిగిందన్నది బహిరంగ రహస్యం. రికార్డులు ట్యాంపర్ చేసి, బడుగులను బెదిరించి ఏకంగా లక్ష కోట్ల విలువైన భూములను చెరబట్టారు. వెబ్ ల్యాండ్‌లో పేర్లు మార్చి పేదల అసైన్డ్ భూములను కాజేశారు. గంటా, వెలగపూడి అండ్ కో సాగరతీరాన్ని, భీమిలి, మధురవాడ ప్రాంతాలను చెరబట్టారు. గంటా వేల కోట్ల భూములు దోచుకున్నారంటూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సిట్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

- మహానేత వైఎస్సార్ హయాంలో ఐటీ రంగ అభివృద్ధి జిల్లాలో తేజరిల్లింది. 1999లో రూ.284 కోట్లుగా ఉన్న ఐటీ ఎగుమతులు టర్నోవర్ 2009 నాటికి రూ.32,509 కోట్లకు పెరిగింది. ఆయన మరణం తర్వాత వచ్చిన ప్రభుత్వాల హయాంలో ఐటీ ఉత్పత్తుల విలువ రూ.3,600 కోట్లకి పడిపోయింది. చంద్రబాబు హయాంలో ఒక్క దిగ్గజ కంపెనీ కూడా రాలేదు.
- జీవీఎంసీ పరిధిలో 2014 నుంచి 2019 వరకు మొత్తం 4,450 పనులకు గానూ రూ.1,450 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు.
- జీవీఎంసీ పరిధిలో రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధిపై దృష్టి సారించలేదు. దీంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడేవారు.
- విశాల సముద్ర తీరం ఉన్న జిల్లాలో వైజాగ్ ఎవరొచ్చిన ఆర్కే బీచ్‌కు మాత్రమే వెళ్లేవారు. మిగిలిన బీచ్‌లు చెత్తతో నిండిపోయి సందర్శకులకు రోత పుట్టించేవి. ఏ ఒక్క బీచ్ కూడా అభివృద్ధికి నోచుకోలేదు.
- చంద్రబాబు హయాంలో పార్కులకు వెళ్లాలంటే భయపడేవారు. పార్కులో కూర్చోడానికి బెంచ్‌లు ఉండేవి కాదు. వీఎంఆర్డీఏ, శివాజీ, లుంబినీ పార్కులు శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోలేదు.
- ఎన్నికల వరకు కాలయాపన చేసి.. 2018 చివర్లో హడావిడిగా ఎస్‌పీడీ ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన చేసి విస్మరించేశారు.
- విశాఖ మెట్రో డీపీఆర్ కేంద్రానికి పంపించేశామంటూ హడావిడి చేశారు. కానీ కేంద్రం.. టీడీపీ ప్రభుత్వం మెట్రో డీపీఆర్ ఇవ్వలేదని తేల్చి చెప్పింది.
- రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులు వంటి ఎందరో మహానుభావులను అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని నిర్వీర్యం చేసి.. గీతంను అభివృద్ధి చేసేందుకు కుట్రలు పన్నారు.
- స్టార్టప్‌లకు ప్రోత్సాహమిస్తామని ప్రకటించి.. ఆచరణలో పట్టించుకోలేదు.
- ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్‌ను పూర్తిగా విస్మరించింది. ప్రజారోగ్యాన్ని పట్టించుకోలేదు.

ఏం నెరవేర్చావ్ బాబూ?

విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తానంటూ 1997 నుంచి చెబుతున్న చంద్రబాబు.. జిల్లా అభివృద్ధికి మాత్రం చిత్తశుద్ధితో ఏనాడూ వ్యవహరించలేదు. 2014 ఎన్నికల సమయంలో విశాఖకు హామీలిచ్చిన చంద్రబాబు 2019 వరకూ అధికారంలో ఉన్నా.. అమలు చేయలేదు. 2014 నుంచి ఐదేళ్ల పాటు ఏకంగా 108 సార్లు విశాఖకు వచ్చిన బాబు.. ఇచ్చిన హామీల్ని మాత్రం తుంగలో తొక్కేశారు. విశాఖలో వుడాకు సంబంధించిన రూ.1,600 కోట్లు విలువైన భూముల్ని విక్రయించి.. హైదరాబాద్‌లో తన భూముల పక్కన డెవలప్‌మెంట్ కోసం వినియోగించిన చంద్రబాబు.. విశాఖపై ఆ కృతజ్ఞతైనా తీర్చుకోలేదు.

- డిసెంబర్ 10, 2014న సబ్బవరం మండలం ఆరిపాక పంచాయతీ లగిశెట్టిపాలెంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో సబ్బవరంలో ఖాళీగా ఉన్న 700 ఎకరాల్లో ఎస్‌ఈజెడ్ తీసుకొస్తామని, ఏదైనా భారీ పరిశ్రమ తీసుకొస్తానన్నారు. తర్వాత కనీసం దాని గురించి పట్టించుకోలేదు.
- డిసెంబర్ 17, 2014న జాతీయ స్థాయి పారిశ్రామిక సంస్థల సీఈవోల సదస్సులో పాల్గొన్న సందర్భంగా విశాఖతో పాటు ఉత్తరాంధ్రకు ఉపయోగపడే విధంగా విమ్స్‌ను సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. కానీ తర్వాత విమ్స్‌ని ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించారు. సూపర్ స్పెషాలిటీ వార్డుల పేరిట పీపీపీ పద్ధతిలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు జీవో జారీ చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక.. విమ్స్‌లో సూపర్ సేవలు మొదలయ్యాయి.
- 2015 మార్చి 13న ఏపీ సర్కార్ తలపెట్టిన ఏడు మిషన్లలో ఒకటైన మౌలిక సదుపాయాల మిషన్ ప్రారంభోత్సవ సభలో విశాఖలో కూచిపూడి కళాక్షేత్రం నిర్మిస్తామనీ, జాతీయ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ బంగాళాఖాతంలో కలిపేశారు.
- 2014 అక్టోబర్ 16న 10 వేల మందికి సరిపడా ఐటీ టౌన్ షిప్‌ను నిర్మిస్తామని చెప్పారు. మెట్రో రైల్ నిర్మాణాన్ని రానున్న రెండేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు. డీపీఆర్ కేంద్రానికి పంపించేశామని చంద్రబాబు చెప్పినా.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే డీపీఆర్ కేంద్రానికి చేరింది. ఐటీ టౌన్ షిప్ హామీ గాల్లోనే ఆవిరైపోయింది.

ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇచ్చిన హామీలకు వాస్తవాలకు ఏమాత్రం పొంతనలేని వ్యక్తి చంద్రబాబు. మళ్లీ చెబుతున్న హామీలకు, ఆయన మాటలకు గ్యారెంటీ లేదు.. ఇంకా సూపర్ సిక్స్ అమలు చేస్తారంటే నమ్మే ప్రసక్తే లేదని విశాఖ వాసులు స్పష్టం చేస్తున్నారు.

ఇదీ మార్పు అంటే..

అభివృద్ధి అంటే.. భారీ భవంతులు నిర్మించడం మాత్రమే కాదు.. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం.. ఊరూ.. వాడల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం.. సగటు వ్యక్తి చెంతకు పరిపాలన వ్యవస్థని తీసుకురావడం.. ఆహ్లాదాన్ని పంచడం.. ఆనందాన్ని అందించడం.. ఉపాధి అవకాశాలు కల్పించడం.. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం.. ప్రతి ఒక్కరూ సామాజికంగా.. ఆర్థికంగా ఎదగడం. ఇవన్నీ.. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా.. నెరవేరలేదు. 2019 వరకూ ఇకపై నెరవేరవు కూడా అనుకున్నారంతా.! కానీ.. కాలం మారింది. పాలకులు మారారు. వ్యవస్థలో మార్పు వచ్చింది. రాజకీయమంటే.. పార్టీలతో కలబడటం కాదు.. ప్రజలతో కలిసి నడవడం.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగించడం అన్న రీతిలో ఈ ఐదేళ్ల కాలంలో జిల్లాలో విభిన్న మార్పులు చోటుచేసుకున్నాయి. పనికెళ్లిన పిల్లాడు.. బడికెళ్లాడు. చదువు ఆపేద్దామని అనుకున్న పేద విద్యార్థి.. కాలేజీల్లో ఇంటర్న్‌షిప్‌లు చేస్తున్నాడు. వలస వెళ్లిన నిరుద్యోగి.. దర్జాగా సొంతూరికి సమీపంలోనే ఉపాధి పొందాడు. ఆలోచనలున్నా.. అమలవ్వవనే నిరుత్సాహంతో ఉన్న వ్యాపారి కుటీర పరిశ్రమలు ప్రారంభించి.. పది మందికి ఉపాధి కల్పిస్తున్నాడు. గత ప్రభుత్వ హయాంలో కునారిల్లిన ఐటీ పరిశ్రమ.. కొత్త పుంతలు తొక్కుతోంది. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని రహదారులు.. అద్దంలా మెరుస్తున్నాయి. పార్కులు ఆహ్లాదకరంగా దర్శనమిస్తున్నాయి. జంక్షన్లు జామ్ అవ్వడం లేదు. ప్రతి కోణంలోనూ సాగరాన్ని మించేలా జిల్లా పరిధిలో అభివృద్ధి కెరటాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి.


2019-24

- 2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ కబ్జాదారుల చెర నుంచి ఏకంగా 270 ప్రాంతాల్లో భూములను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.5 వేల కోట్ల విలువైన 430.81 ఎకరాలను ప్రభుత్వం కాపాడింది.
- 2019 నుంచి ఐటీ ఊపందుకుంది. బీచ్ ఐటీ కాన్సెప్ట్‌కు ప్రపంచ దిగ్గజ సంస్థలు సాహో అన్నాయి. రూ.12,000 కోట్లకు ఎగుమతులు చేరుకున్నాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్, యాక్సెంచర్, రాండ్‌స్టాడ్, డబ్ల్యూఎన్‌ఎస్, అమెజాన్ తదితర ఐటీ, ఐటీ అనుబంధ దిగ్గజ సంస్థలన్నీ విశాఖవైపు అడుగులు వేశాయి. విప్రో సంస్థ తన కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమైంది.
- జీవీఎంసీ పరిధిలో 2019 నుంచి 2024 వరకు 9,920 పనులను చేపట్టింది. ఇందు కోసం రూ.2,490 కోట్ల మేర వ్యయం చేసింది. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మరో రూ.66 కోట్లతో 708 పనులు చేపట్టింది.
- 2019–24 మధ్యలో రూ.547.45 కోట్లతో 2,089 రహదారి పనులు మంజూరు కాగా.. ఇప్పటికే రూ.202.59 కోట్లతో 1,216 పనులు పూర్తయ్యాయి. వివిధ ఫండ్స్ కింద వచ్చిన నిధులతో రూ.104 కోట్లతో 27 కిమీ మేర రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.462.70 లక్షలతో 20 బస్ బేలు నిర్మించారు.
- 2019 తర్వాత 11 బీచ్‌లను అభివృద్ధి చేశారు. రుషికొండ బీచ్ అంతర్జాతీయ బీచ్‌గా బ్లూఫ్లాగ్‌తో రెపరెపలాడుతోంది. రూ.12.55 కోట్లతో కొనుగోలు చేసిన బీచ్ క్లీనింగ్ యంత్రాలతో తీర ప్రాంతాలను నిత్యం శుభ్రం చేస్తున్నారు.
- ప్రతి వార్డులోనూ ఓపెన్ జిమ్ వచ్చింది. భిన్నమైన పార్కులు వచ్చాయి. రూ.33 కోట్లతో వీఎంఆర్డీఏ పార్కును అభివృద్ధి చేశారు. శివాజీ పార్కు రూ.1.53 కోట్లతో కొత్తందాలను సంతరించుకుంది. సిరిపురం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన వైజాగ్ స్క్వేర్ నగరానికి స్పెషల్ అట్రాక్షన్‌గా మారింది. రూ.16 కోట్లతో 8 థీమ్ పార్కులను అభివృద్ధి చేశారు. రూ.7.5 కోట్లతో సీహారియర్ మ్యూజియంను ఏర్పాటు చేశారు. మరో రూ.50 కోట్లతో 106 పార్కులను తీర్చిదిద్దారు.
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.150 కోట్ల వ్యయంతో ఎన్‌ఏడీ ఫ్లైఓవర్‌ను పూర్తి చేసింది. రూ.20 కోట్లతో ఆర్‌వోబీ నిర్మాణ పనులను ప్రారంభించింది.
- జగదాంబ జంక్షన్‌లో పార్కింగ్ కష్టాలకు చెక్ చెబుతూ రూ.11.45 కోట్లతో దేశంలోనే తొలి మెకనైజ్డ్ ఆటోమేటిక్ పార్కింగ్ ప్రాజెక్టు నిర్మించింది. వీఎంఆర్డీఏ ఉద్యోగ భవన్ ఎదురుగా ఉన్న 1.35 ఎకరాల్లో రూ.67.57 కోట్లతో ఎంఎల్‌సీపీ ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి.
- రూ.14 వేల కోట్లతో లైట్ మెట్రో ప్రాజెక్టు డీపీఆర్‌కు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసి.. కేంద్రానికి పంపించింది.
- ఏయూలో 18కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేశారు. రూ.100 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ, పరిశోధన కేంద్రాలు, ఫార్మా టెస్టింగ్, ఇంక్యుబేషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీపీఐ) ఏయూలో ప్రతిష్టాత్మకంగా ఇంక్యుబేషన్, స్టార్టప్ ఎకో సిస్టం అభివృద్ధి చేస్తోంది. ఏయూ దిశ దశను మార్చేలా ఆ-హబ్ ఏర్పాటైంది. 140కి పైగా సంస్థలు ఇక్కడ తమ సేవలు ప్రారంభించాయి. ఏయూ–నాస్‌కామ్‌తో సంయుక్తంగా దాదాపు రూ.27 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభమైంది. 50కి పైగా స్టార్టప్ సంస్థలు విజయవంతంగా సాగుతున్నాయి.
- రూ.600 కోట్లతో కేజీహెచ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. రెండో క్యాజువాలిటీని నిర్మించారు. కార్డియాలజీ విభాగాన్ని పునర్ నిర్మించారు. ఓపెన్ హార్ట్ సర్జరీలకు అవసరమైన యంత్రాలను సమకూర్చారు. క్రిటికల్ కేర్ బ్లాక్, పిల్లల వార్డులను ఆధునికీకరించారు. వార్డుల్లో వసతులు మెరుగుపర్చారు. ఎంఆర్ఐ, సిటీ స్కాన్ పరికరాలను ఏర్పాటు చేశారు. సీఎస్సార్ నిధులతో సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి.. ఉత్పత్తి చేస్తున్నారు. ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసేందుకు వార్డుల్లో యూపీహెచ్‌సీను నిర్మించారు. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఆధునికీకరించారు.

ఖైదీలకూ ఓటు హక్కు

ఆరిలోవ: జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలకూ ఓటు హక్కు ఉంది. అయితే ఇది అందరి ఖైదీలకూ వర్తించదు. కొందరికే ఆ అవకాశం ఉంటుంది. సాధారణంగా జైలులో శిక్ష పడిన ఖైదీలు, రిమాండ్ ఖైదీలు, డిటెన్యూస్ ఖైదీలు ఉంటారు. వారిలో డిటెన్యూస్ ఖైదీలు సాధారణ ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవడానికి అవకాశం కల్పించారు. కొందరు తరచూ నేరాలు చేసి జైలులో రిమాండ్, శిక్ష అనువిస్తుంటారు. వారు బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ తప్పు చేసి సమాజానికి ఇబ్బంది కలిగిస్తారని జిల్లా కలెక్టర్ భావించి అలాంటి వారిని జైల్‌లో ఉంచాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తారు. ఆ సమయంలో తప్పు చేయకపోయినప్పటికీ అలాంటి వారిని పోలీసులు ఒక సంవత్సరం పాటు జైలుకు పంపుతారు. అటువంటి వారిని డిటెన్యూస్ ఖైదీలు అని పిలుస్తారు. విశాఖ కేంద్ర కారాగారంలో 15 మంది డిటెన్యూస్ ఖైదీలు ఉన్నారు. వారిలో ఒడిశా, ఆంధ్రా బోర్డర్‌లో ఉన్న ఇద్దరు ఖైదీలకు ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాలేదు. మిగతా 13 మందికి పోస్టల్ బ్యాలెట్ల కోసం ఎన్నికల అధికారులకు జాబితా పంపించినట్టు జైల్ సూపరింటెండెంట్ ఎస్.కిశోర్‌కుమార్ తెలిపారు. వారిలో నలుగురు అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వారు కాగా.. మిగతా వారు విశాఖ జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు.

జాతీయ బాక్సింగ్ పోటీల విజేతలకు సత్కారం



అభినందిస్తున్న స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్, సీజీఎం, కోచ్

ఉక్కునగరం: జాతీయ బాక్సింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన విజేతలను శనివారం సత్కరించారు. ఆల్ ఇండియా స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో ఇటీవల టాటానగర్‌లో నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో సబ్ జూనియర్ కేటగిరీలో విశాఖ స్టీల్‌ప్లాంట్ నుంచి పాల్గొన్న క్రీడాకారులు ఎస్.నరేంద్ర కుమార్, ఎం.దిలేష్, కె. సాయి లోహిత్ గోల్డ్ మెడల్స్ గెలుపొందారు. ఈ పోటీల్లో దిలేష్ బెస్ట్ బాక్సర్‌గా ఎంపికయ్యాడు. జూనియర్ కేటగిరీలో ఎం.లిఖిత్ కుమార్, ఎస్.రామ్‌చరణ్ కుమార్ గోల్డ్ మెడల్స్ సాధించగా రామ్‌చరణ్ కుమార్ బెస్ట్ బాక్సర్‌గా ఎంపికయ్యాడు. నరేంద్ర కుమార్ ఈ నెల 13 నుంచి 27 వరకు బళ్లారిలో బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించనున్న జాతీయ సబ్ జూనియర్ క్యాంప్‌నకు ఎంపిక కావడం గమనార్హం.

మినీ భారత్ విశాఖ..



విశాఖ ఎంపీ పరిధిలో ఓటర్లు	
పురుషులు	9,48,008
మహిళలు	9,78,261
థర్డ్‌జెండర్	121
మొత్తం ఓటర్లు	19,26,390

ఒకప్పుడు విజయనగరం, అనకాపల్లి, అరకు ఏజెన్సీలు కూడా విశాఖ పార్లమెంట్ స్థానం పరిధిలో ఉండేవి. తర్వాత అనకాపల్లి, విజయనగరం, అరకు లోక్‌సభ స్థానాలుగా మారాయి. ప్రస్తుతం విశాఖపట్నం పార్లమెంట్ స్థానం పరిధిలో జిల్లాలోని విశాఖ తూర్పు, పశ్చిమం, దక్షిణం, ఉత్తరం, భీమిలి, గాజువాక నియోజకవర్గాలతో పాటు విజయనగరం జిల్లాలోని శృంగవరపు కోట నియోజకవర్గం ఉంది.

తొలినాళ్లలో స్థానికులే

1952 నుంచి విశాఖ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలు జరగ్గా.. 1989 వరకూ స్థానికులకే ప్రజలు పట్టం కట్టారు. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. రాజకీయాల్లో స్థానికులను కాదని స్థానికేతరులవైపే మొగ్గు చూపుతున్నారు. 2019 ఎన్నికల వరకూ అదే జరిగింది. ఈసారి మాత్రం మళ్లీ చరిత్ర పునరావృతమవుతుందని అంతా భావిస్తున్నారు. ఎందుకంటే వైఎస్సార్ సీపీ తరఫున జిల్లాకు చెందిన బొత్స ఝాన్సీ పోటీ చేస్తున్నారు. టీడీపీ మాత్రం స్థానికేతరుడికి టికెట్ ఇచ్చింది. అయితే బొత్స ఝాన్సీకే గెలుపు అవకాశాలున్నాయని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి.

స్వతంత్రుల నుంచి.. స్థానికేతరులకు పట్టు

నియోజకవర్గ పరిధిలో మొదట్లో స్వతంత్రుల హవా కొనసాగింది. 1952 నుంచి 1971 ఎన్నికల వరకూ ఇండిపెండెంట్స్‌గా బరిలో దిగిన వారినే విశాఖ ప్రజలు విజయతీరాలకు చేర్చారు. ఇప్పటి వరకూ ఈ ఎంపీ స్థానానికి 17 సార్లు ఎన్నికలు జరగ్గా.. నాలుగు సార్లు ఇండిపెండెంట్స్ విజయం సాధించగా, ఎనిమిది సార్లు కాంగ్రెస్, మూడు సార్లు టీడీపీ, ఒకసారి బీజేపీ, 2019లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేసింది.

సువిశాల సాగరతీరం ఓ వైపు.. తూర్పు కనుమలు మరోవైపు.. సహజశక్తి వనరులు, అందాల ప్రకృతి సోయగాలతో విలసిల్లే విశాఖ నగరానికి రాష్ట్రంలో ఏ ప్రాంతానికీ లేని విశిష్టత ఉంది. కుల మతాలు, రాగద్వేషాలకూ పూర్తిగా దూరంగా ఉండే ప్రాంతంగా గుర్తింపుతో పాటు వలసవాదులన్న వివక్ష లేని అతి పెద్ద నగరమిది. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చినా.. ఉత్తరాది మొదలుకుని దక్షిణాది వరకు.. అన్ని వర్గాల ప్రజలకూ స్థిర నివాసంగా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం మారింది. ఉమ్మడి రాష్ట్రంలో గ్రేటర్ సిటీ హోదా పొందిన తొలి నగరంగా గుర్తింపూ సొంతం చేసుకుంది. అన్ని వర్గాల ప్రజలతో మినీ భారతదేశంగా అందర్నీ ఆకర్షించే నగరం.. రాజకీయంగానూ అనేక విభిన్నతలు కలిగి ఉంది.

సాక్షి, విశాఖపట్నం

వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్లిలా...

కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ ఇక్కడే స్థిరపడిన వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు కూడా గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుతం నగరంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఓటర్లు దాదాపు లక్షల వరకూ ఉంటారని అంచనా. వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్ల వివరాల్ని ఓసారి పరిశీలిస్తే..

గుజరాతీలు	14,000
రాజస్థానీలు	12,500
మహరాష్ట్ర	9,500
బెంగాలీలు	8,000
ఒడిశావాసులు	7,000
సిక్కులు	5,500
మధ్యప్రదేశ్	6,500
ఉత్తరప్రదేశ్	5,000
కేరళ	8,000

ఇతర రాష్ట్రాల వారు 16 వేల మంది వరకూ ఉంటారు.

విశాఖ నుంచి ఎన్నికల్లో గెలుపొందిన నేతలు వీరే..

సంవత్సరం	విజేత	పార్టీ	మెజారిటీ
1952	పీవీజీ రాజు	స్వతంత్ర	60,114
1957	పీవీజీ రాజు	స్వతంత్ర	61,112
1962	విజయ్ అన్నా	కాంగ్రెస్	91,142
1967	తెన్నేటి విశ్వనాథం	స్వతంత్ర	34,073
1971	పీవీజీ రాజు	స్వతంత్ర	67,188
1977	ద్రోణంరాజు సత్యనారాయణ	కాంగ్రెస్	42,819
1980	కె.అప్పలస్వామి	కాంగ్రెస్	34,635
1984	బాట్టం శ్రీరామమూర్తి	టీడీపీ	1,40,431
1989	ఉమా గజపతిరాజు	కాంగ్రెస్	25,733
1991	ఎంవీవీఎస్ మూర్తి	టీడీపీ	5,138
1996	టి.సుబ్బరామిరెడ్డి	కాంగ్రెస్	7,459
1998	టి.సుబ్బరామిరెడ్డి	కాంగ్రెస్	61,517
1999	ఎంవీవీఎస్ మూర్తి	టీడీపీ	38,919
2004	నేదురుమల్లి జనార్ధనరెడ్డి	కాంగ్రెస్	1,30,571
2009	దగ్గుబాటి పురందేశ్వరి	కాంగ్రెస్	66,686
2014	కంభంపాటి హరిబాబు	బీజేపీ	90,488
2019	ఎంవీవీ సత్యనారాయణ	వైఎస్సార్ సీపీ	4,414

ఎన్నికల వేళ ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం : రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలతోపాటు వేసవి రద్దీ దృష్ట్యా ప్రయాణికుల కోసం పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ ఓ ప్రకటనలో తెలిపారు.

- సికింద్రాబాద్ – విశాఖపట్నం (07097) స్పెషల్ ఈ నెల 12న ఆదివారం రాత్రి 7:45 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 6.30 గంటకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం – సికింద్రాబాద్ (07098) స్పెషల్ ఈ నెల 13న సోమవారం రాత్రి 7.50 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.
- కేఎస్ఆర్ బెంగళూరు – రూర్కెలా (06249) సమ్మర్ స్పెషల్ ఈ నెల 17న శుక్రవారం 9:15 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటిరోజు సాయంత్రం 4:08 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 4.10 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 5 గంటలకు రూర్కెలా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రూర్కెలా – కేఎస్ఆర్ బెంగళూరు (06250) సమ్మర్ స్పెషల్ ఈ నెల 19న ఆదివారం ఉదయం 7 గంటలకు రూర్కెలాలో బయల్దేరి అదే రోజు రాత్రి 7.15 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 7.20 గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.
- బెంగళూరు – ఖరగ్‌పూర్ (06259) సమ్మర్ స్పెషల్ ఈ నెల 25న శనివారం ఉదయం 10.15 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 5.28 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 5.30 గంటలకు బయల్దేరి అదే రోజు రాత్రి 7.30 గంటలకు ఖరగ్‌పూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ – బెంగళూరు (06260) సమ్మర్ స్పెషల్ ఈ నెల 26న ఆదివారం రాత్రి 10.15 గంటలకు ఖరగ్‌పూర్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 11 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 11.02 గంటలకు బయల్దేరి మంగళవారం ఉదయం 8 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.
- బెంగళూరు – ఖుర్దారోడ్ (06251) సమ్మర్ స్పెషల్ ఈ నెల 18న శనివారం ఉదయం 10.15 గంటలకు బెంగళూరులో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 5.28 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 5.30 గంటలకు బయల్దేరి అదే రోజు ఆదివారం రాత్రి 9 గంటలకు ఖుర్దారోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఖుర్దారోడ్ – బెంగళూరు (06256) సమ్మర్ స్పెషల్ ఈ నెల 19న ఆదివారం రాత్రి 10.30 గంటలకు ఖుర్దారోడ్‌లో బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 3.13 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 3.15 గంటలకు బయల్దేరి మంగళవారం ఉదయం 10.55 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది.

డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద ముమ్మర ఏర్పాట్లు

మహారాణిపేట : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మెటీరియల్ తీసుకెళ్లేందుకు, తిరిగి స్వీకరించేందుకు అనుగుణంగా ఏయూలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంల పంపిణీకి సంబంధించి ఏయూ ఇంజినీరింగ్ క్యాంపస్‌లో ఏడు డిస్ట్రిబ్యూషన్, ఏడు రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఆదివారం ఉదయం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున శనివారం సాయంత్రం పరిశీలించారు. ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు, నోడల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మెటీరియల్ పంపిణీ క్రతువు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. సిబ్బంది వచ్చేందుకు, వెళ్లేందుకు.. మెటీరియల్ తీసుకునేందుకు అనువుగా ఎక్కడికక్కడ నియోజకవర్గాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. జర్మన్ హ్యాంగర్ల సాయంతో టెంట్లు వేశారు. సిబ్బంది ఆయా కౌంటర్లకు సులభంగా చేరుకునేలా సమాచారం తెలుపుతూ ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు. రూట్ల వారీగా సిబ్బంది వచ్చి సామగ్రి తీసుకునేందుకు వీలుగా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు జీవీఎంసీ ఏడీసీ విశ్వనాథన్ వివరించారు. జేసీ కె.మయూర్ అశోక్, ఆర్వోలు ఉన్నారు.



ఏర్పాట్లను కలెక్టర్ మల్లికార్జున, జేసీ అశోక్‌కు వివరిస్తున్న జీవీఎంసీ ఏడీసీ విశ్వనాథన్

ప్రచార పర్వం



వాసుపల్లి సైన్యం : వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రచార రథం పైనుంచి నమస్కరిస్తున్న 'దక్షిణ' ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్. చిత్రంలో కోలా గురువులు, జాన్‌వెస్లీ



గెలుపు గుర్రంపై రా'రాజు' : వైఎస్సార్ సీపీ శ్రేణులు నిర్వహించిన భారీ ర్యాలీలో గుర్రం పైనుంచి అభివాదం చేస్తున్న 'ఉత్తర' ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు



మేమంతా సిద్ధం : స్టీల్‌ప్లాంట్ బీసీ గేటు వద్ద ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్. చిత్రంలో ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తిరెడ్డి, మంత్రి రాజశేఖర్



గిరిగిరా తిరగాలి ఫ్యాన్ : జీవీఎంసీ 9 వార్డులో వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న మహిళలు



విజయీభవ : భీమిలిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును సత్కరించి హారతిస్తున్న మహిళలు



ఫ్యామిలీ సపోర్ట్ : వైఎస్సార్ సీపీ విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంవీవీ సత్యనారాయణకు మద్దతుగా జీవీఎంసీ 20వ వార్డులో ప్రచారం చేస్తున్న కుమారుడు శరత్

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, మూడు రాజధానులకే 'ఓటు'

- దళిత సంఘాలు స్పష్టం



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాద్, తదితరులు

మహారాణిపేట : అభివృద్ధి వికేంద్రీకరణ.. మూడు రాజధానులకే బహుజన పరిరక్షణ సమితి, మాల మహానాడు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంపూర్ణ మద్దతు అని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాదరావు స్పష్టం చేశారు. శనివారం మూడు రాజధానులకు సంబంధించిన బ్రోచర్‌ను విశాఖ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వైఎస్సార్ సీపీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. 2024లో మళ్లీ అధికారంలో వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని బహుజన పరిరక్షణ సమితి నాయకులు, మాల మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి తెలిపారు.

దళిత ద్రోహి చంద్రబాబు



సమావేశంలో పాల్గొన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

అక్కిరెడ్డిపాలెం: దళిత ద్రోహి చంద్రబాబు నాయుడు అని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షురాలు మల్లేశ్వరి అన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న దళితులందరూ చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చట్టివానిపాలెంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రజక ఐక్య వేదిక అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు మాట్లాడుతూ దేశ చరిత్రలో జగన్‌మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ ముఖ్యమంత్రీ ప్రవేశపెట్టలేదన్నారు. ప్రతీ సంఘానికి కార్పొరేషన్లు కేటాయించి, ఆయా వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహా నాయకుడని పేర్కొన్నారు. దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమం కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా జగన్‌మోహన్ రెడ్డితోనే ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు ఈగలపాటి యువశ్రీ, రామ్మోహన రావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌కు 13న సెలవు

కొమ్మాది : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న రుషికొండలోని బ్లూఫ్లాగ్ బీచ్‌కు సెలవు ప్రకటిస్తున్నట్లు పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి ప్రకటనలో తెలిపారు. బ్లూఫ్లాగ్ బీచ్‌లో విశాఖపట్నంతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన కార్మికులున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సెలవు మంజూరు చేసినట్లు తెలిపారు. పర్యాటకులెవ్వరూ ఆ రోజు బ్లూఫ్లాగ్ బీచ్‌కు రావొద్దని సూచించారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపితే

పోటీ నుంచి తప్పుకుంటా..

- కూటమికి ఓటు వేస్తే ప్లాంట్ అమ్మకానికి ఒప్పుకున్నట్లే..
- పదవులతో సంబంధం లేకుండా పోరాడడం మా నైజం..
- విశాఖ పరిపాలన రాజధాని అయితే టైర్ – 1 సిటీలో ఒకటిగా అభివృద్ధి
- వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి



మీడియాతో మట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, చిత్రంలో మంత్రి బొత్స సత్యనారాయణ

సాక్షి, విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను బీజేపీ వెనక్కి తీసుకుంటే తాను తక్షణమే పోటీ నుంచి తప్పుకుంటానని వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీ సవాల్ విసిరారు. మాకు పదవులు ముఖ్యం కాదు..ఉత్తరాంధ్రుల ఆత్మగౌరవమైన స్టీల్ ప్లాంట్‌ను కాపాడడమే ముఖ్యమని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకోవడమే మా బాధ్యత అని.. తనను ఎంపీగా, గాజువాక నుంచి అమర్‌నాథ్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతామని అన్నారు. కాదని గాజువాకలో టీడీపీకి ఓటేస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి మద్దతిచ్చినట్లే తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అడ్డుకోవడం కారణంగానే స్టీల్ ప్లాంట్ ఆగిందని.. లేదంటే ప్రధానమంత్రి మోదీ ఎప్పుడో అమ్మేసేవారన్నారు. శనివారం లాసన్స్‌బే కాలనీలో తన క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ సభల్లో స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై ఏదైనా సందేశం ఉంటుందని ప్రజలంతా ఎదురు చూశారని... కానీ లేకపోవడం చాలా బాధాకరమన్నారు.

రాజధానితో టైర్–1 సిటీగా విశాఖ అభివృద్ధి


విశాఖ పరిపాలనా రాజధాని అయితే దేశంలోనే ఉన్న టైర్–1 సిటీల్లో ఒకటిగా అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్ విశాఖ అభివృద్ధి కోసం, ఇక్కడి సమస్యల కోసం లోక్‌సభలో గట్టిగా తన వాణిని వినిపించానన్నారు..రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్ లా విశాఖ అభివృద్ధి జరగనుందన్నారు. విశాఖ ఐటీ హబ్‌గా.. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు, 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రానున్న యువతకు బంగారు భవిష్యత్తు కల్పించడమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. 2009లో లోకసభ సభ్యురాలిగా తాను ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కాప్టివ్ మైన్స్‌ను కేటాయించాల్సిందిగా లోక్‌సభలో డిమాండ్ చేశానని గుర్తు చేశారు. ప్రైవేట్ రంగంలో నడుస్తున్న సంస్థలకే మైన్స్ ఉన్నప్పుడు పబ్లిక్ రంగ సంస్థ అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గనులను కేటాయిస్తే సంస్థ మనుగడ కొనసాగుతుందని లోక్‌సభలో అప్పుడే లేవనెత్తానన్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్‌ను రక్షించండని.. ప్రభుత్వ రంగ సంస్థను రక్షించాలని అప్పటిలోనే పార్లమెంటులో కోరానన్నారు.

మీ ఇంటి ఆడపడుచును గెలిపించండి..

ఎంపీగా పోటీచేస్తున్న మీ ఇంటి ఆడపడుచును అయిన తనను గెలిపిస్తే విశాఖను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బొత్స ఝాన్సీలక్ష్మి హామీ ఇచ్చారు. తాను పుట్టిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం తనపై ఉందని పేర్కొన్నారు. తాను ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజలు హారతులు పలకుతూ అపూర్వ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తానని పేర్కొన్నారు.

నాపై ఆరోపణలు నిరూపించాలి

విష్ణుకుమార్‌రాజుకు కె.కె.రాజు సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న కె.కె.రాజు

సీతమ్మధార(విశాఖ ఉత్తర): తనపై బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు చేసిన ఆరోపణలను నిరూపించాలని, లేనిపక్షంలో రాజకీయాల నుంచి తప్పుకోవాలని వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సవాల్ విసిరారు. బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని పార్టీ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఒక సెంట్ భూమి అక్రమంగా సంపాదించానని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. విలువలతో కూడిన రాజకీయం చేస్తున్నానని, మీలా తప్పుడు మార్గంలో సంపాదించలేదని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఏకపక్షం

రానున్న ఎన్నికల్లో ధర్మానికి.. అధర్మానికి జరిగే యుద్ధంలో వైఎస్సార్‌సీపీయే గెలుస్తుందని, కూటమి అభ్యర్థులను ఓటమి భయం వెంటాడుతోందని కె.కె.రాజు అన్నారు. గతంలో బీజేపీ ఎమ్మెల్యేగా, ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన విష్ణుకుమార్‌రాజు ఉత్తరాంధ్ర అభివృద్ధికి వెలగబెట్టింది ఏముందని ప్రశ్నించారు. 2019 ఎన్నికల సమయంలో తాను ఓడినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీల్లో నియోజకవర్గంలో 95 శాతం నెరవేర్చానని తెలిపారు. ఈ హామీలు ఇచ్చినప్పుడు చాలా మంది నాయకులు అవి జరగవని తనను ఎగతాళి చేశారన్నారు. సీఎం జగన్ సహకారంతో ఆ హామీలన్నీ తాను అమలు చేసి చూపించానన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

గిరిప్రదక్షిణ రోడ్డు, అక్కయ్యపాలెం, బర్మాకాలనీల రహదారుల విస్తరణల్లో అనేక అవాంతారాలు ఎదురైనా పూర్తి చేసి చూపించామని కె.కె.రాజు తెలిపారు. ఓట్ల కోసం కాకుండా ప్రజల కోసం మేలు చేసే పనులు చేశానని, రూ.1,480 కోట్ల పెట్టుబడితో రహేజా గ్రూప్‌కు చెందిన ఇనార్బిట్ మాల్, ఐటీ టవర్, కన్వెన్షన్ హాల్, ఏఎంసీ మాల్ తీసుకొచ్చి ఉత్తర నియోజకవర్గ దశాదిశను మార్చానని చెప్పారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే సుమారు రోజుకు 50 వేల మందికి పైగా పర్యాటకులు వచ్చే అవకాశముందన్నారు. 15 వేల మంది స్థానికులకు ఉపాధి అవకాశాలతోపాటు స్థానిక వ్యాపారులకు అన్ని రకాలుగా లాభదాయకంగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు. చేతులు జోడించి అడుగుతున్నా.. ఉత్తరాంధ్ర ప్రజలు ఒకసారి ఆలోచించి, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

జైల్ వద్ద 'గంటా' హడావుడి

- నిబంధనలకు విరుద్ధంగా వాహనాలతో లోపలికి..
- సీసీ కెమెరాలు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి..

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారం వద్ద భీమిలి టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు శనివారం మధ్యాహ్నం హడావుడి చేశారు. తన అనుచరులతో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలతో జైలు ఆవరణలోకి ప్రవేశించారు. ఐదారు వాహనాలతో జైల్ గేటు ఎదుట కొంత సేపు హంగామా సృష్టించారు. ఈ సీన్ చూసిన వారు అవాక్కయ్యారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో కార్లతో ప్రధాన ద్వారం దాటి లోపలకు ప్రవేశించడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ విషయం

ఇటీవల భీమిలి నియోజకవర్గం తాళ్లవలసలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవకు కారణమైన రెండు పార్టీలకు చెందిన చెరో ఐదుగురు నాయకులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీంతో టీడీపీ నాయకులను ములాఖత్‌లో కలవడానికి శనివారం గంటా శ్రీనివాసరావు కేంద్ర కారాగారానికి అనుచరులతో కాన్వాయ్ మాదిరిగా కొన్ని కార్లలో వెళ్లారు.

జైలు అధికారులపై ఒత్తిడి!

అక్కడ జైల్ అధికారులపై గంటా ఒత్తిడి తీసుకువచ్చారు. అన్ని వాహనాలను లోపలకు పంపించాలని పట్టుబట్టారు. ములాఖత్‌కు వచ్చేవారిని లోపలకు పంపించే అవకాశం లేదని అధికారులు తెగేసి చెప్పినా ఆయన వినకుండా మరింత ఒత్తిడి చేశారు. వాహనాలతో లోపలికి కుదరదని చెప్పినా రెండు కార్లతో ప్రధాన ద్వారం దాటుకొని లోపలకు ప్రవేశించారు. ములాఖత్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులపై మళ్లీ ఒత్తిడి తెచ్చారు. తాము అంగీకరించక పోవడంతో రిమాండ్‌లో ఉన్న అనుచరులతో గంటా బయట నుంచి మాట్లాడి వెళ్లిపోయినట్టు జైల్ సూపరింటెండెంట్ కిశోర్‌కుమార్ తెలిపారు. కాగా రిమాండ్‌లో ఉన్న భీమిలికి చెందిన టీడీపీ వారితో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు (10 మంది) సాయంత్రం బెయిల్‌పై విడుదలైనట్లు చెప్పారు.

గంటా తీరుపై విమర్శలు

ఎలాంటి అధికారం లేకపోయినా గంటా శ్రీనివాసరావు కాన్వాయ్‌తో జైల్ వద్దకు వెళ్లడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయన కారును కూడా నిబంధనల ప్రకారం మొదటి ద్వారం దాటి లోపలకు విడిచిపెట్టకూడదు. ఉన్నతాధికారులు సీసీ కెమెరాలు పరిశీలిస్తే అసలు విషయం వెలుగులోకి వస్తుందని పలువురు అంటున్నారు.

108 చోరీకి యత్నం

- తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రాజభరత్‌గా గుర్తింపు



గుర్తు తెలియని వ్యక్తి నడిపిన 108 వాహనం

సింహాచలం: సింహాచలం ప్రాంతంలో అలజడి రేగింది. ఆపి ఉన్న 108 వాహనాన్ని ఓ వ్యక్తి తీసుకెళ్లడంతో దుమారం రేగింది. అయితే వాహనం వెనక భాగంలో ఉన్న డ్రైవర్ కేకలు వేయడంతో స్థానికులు వెంబడించి పట్టుకున్నారు. వివరాలు.. సింహాచలం దేవస్థానం బస్సు గ్యారేజీ ఎదురుగా శనివారం రాత్రి 8 గంటల సమయంలో బీఆర్‌టీఎస్ రోడ్డుపై 108 వాహనం నిలిపారు. వాహనం భాగంలో వెనుక డ్రైవర్, అసిస్టెంట్ మాట్లాడుకుంటున్నారు. ఈ తరుణంలో ఓ వ్యక్తి 108 వాహనాన్ని డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన 108 వాహనం డ్రైవర్ కేకలు వేశాడు. స్థానికులు, వాహనదారులు వెంబడించి పట్టుకున్నారు. సమీపంలో ఉన్న శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద వాహనాన్ని ఆపారు. వాహనం తీసుకెళ్లిన వ్యక్తికి దేహశుద్ధి చేసేందుకు స్థానికులు సిద్ధమవుతుండగా ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని అతన్ని గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 108 వాహనం నడిపినప్పుడు రెండు ద్విచక్రవాహనాలతో పాటు టవేరా వాహనాన్ని ఢీకొట్టాడు. వారికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే 108ని తీసుకెళ్లిన వ్యక్తి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రాజభరత్‌గా పోలీసులు గుర్తించారు. చందనోత్సవానికి వచ్చినట్టు చెబుతున్నారు. కాగా రాజభరత్ మానసిక సమస్యతో మందులు వాడుతున్నాడని.. మందులు సక్రమంగా వేసుకోనప్పుడు ఇలా ప్రవర్తిస్తాడని కుటుంబ సభ్యులు చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తికి మతిస్థిమితం లేదని పోలీసులు భావిస్తున్నారు.

లక్షా పది వేల మందికి అప్పన్న నిజరూప దర్శనం

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని నిజరూపంలో లక్షా పదివేల మంది భక్తులు దర్శించుకున్నారని సింహాచలం దేవస్థానం ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో చందనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సాధారణ భక్తులకు పెద్దపీట వేశామన్నారు. చందనోత్సవం విజయవంతం కావడానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడంతో చందనోత్సవం విజయవంతమైందన్నారు. ఉచిత దర్శనాలు తొందరగా అవ్వాలన్న లక్ష్యంతో టికెట్లు తగ్గించామన్నారు. 10వ తేదీన ఉదయం సుమారు 3 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు 21 గంటల పాటు స్వామివారి నిజరూప దర్శనాన్ని భక్తులకు కల్పించడం జరిగిందన్నారు. దేవదాయశాఖకమిషనర్ ఎస్. సత్యనారాయణ, కలెక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ రవిశంకర్, జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, అడిషినల్ కమిషనర్ ఫకీరప్ప, దేవదాయశాఖ సీఎఫ్‌వో కె.రామచంద్రమోహన్, పలు శాఖల అధికారులకు ఈవో శ్రీనివాసమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు ఒక్కటే.. పేర్లే పలు రకాలు

- అవేమిటో అవలోకించండి

యలమంచిలి రూరల్ : ఓటు వినియోగం సాధారణంగా అందరికీ ఒకే మాదిరిగా ఉంటుంది. కానీ అదే ఓటును కొన్ని సందర్భాల్లో వేరే పేర్లతో పిలుస్తారు. ఓటు వేసే సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునేందుకు కొన్ని ఓట్లను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అంధులు, ఛాలెంజ్, టెండర్, సర్వీస్ ఓటు.. ఇలా వినియోగించే అవకాశం ఉంది.

టెండర్ ఓటు

ఎవరైనా వ్యక్తి ఓటు వేయడానికి వచ్చినప్పుడు అతడి ఓటు అంతకు ముందే మరొకరు వేసినట్లైతే ప్రిసైడింగ్ అధికారి అతడికి బ్యాలెట్ ఓటు ఇచ్చి వేయించాలి. దీన్ని టెండర్ ఓటుగా పిలుస్తారు. ఈ సమాచారాన్ని ఫారం– 17 బీలో నమోదు చేయాలి.

సర్వీస్ ఓటు

ఎవరైనా సర్వీసు ఓటర్లు తమకు సంబంధించిన వ్యక్తుల ద్వారా ఓటు వేయడానికి ఎన్నికల అధికారుల ద్వారా ముందస్తు అనుమతి తీసుకుంటే వారి పేర్లు క్లాసిఫైడ్ సర్వీసు ఓటర్ల లిస్ట్‌లో ఉంటుంది. అలాంటి వ్యక్తి ఓటు వేయడానికి వస్తే జాబితాలో చూసుకుని సాధారణ ఓటరు మాదిరి అతడికి ఓటు హక్కు కల్పిస్తారు.

ఛాలెంజ్ ఓటు

ఓటరు ఎవరైనా ఓటు వేయడానికి వచ్చినపుడు ఎన్నికల ఏజెంట్లు ఆ ఓటరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తే సంబంధిత ఎన్నికల అధికారి ఫిర్యాదు చేసిన వ్యక్తి నుంచి రూ.2 రుసుం తీసుకుని రసీదు ఇస్తారు. వచ్చిన ఓటరు నిజమైనవారా? కాదా? అని విచారిస్తారు. నిజమైన వారని తేలితే అతడికి ఓటు హక్కు కల్పించి రూ.2 రుసుంను జప్తు చేస్తారు. అతను నిజమైన వారు కాదని తేలితే తీసుకున్న రూ. 2 రుసుమును ఎన్నికల ఏజెంట్‌కు అందించి ఓటు వేసేందుకు అనర్హుడిగా ప్రకటిస్తారు.

ఈడీసీ ఓటు

ఎన్నికల సిబ్బంది ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈడీసీ) కలిగి ఉంటే అతడి వివరాలు మార్క్‌డ్ కాపీలో చివర నమోదు చేస్తారు. సాధారణ ఓటరు మాదిరి ఓటింగ్ సౌకర్యం కల్పిస్తారు.

టెస్ట్: ఓటరు ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి ఓటు వేసిన తర్వాత వీవీప్యాట్ నుంచి వచ్చే స్లిప్‌లో తాను ఓటు వేసిన వ్యక్తికి పడలేదని తెలిపితే రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకుంటారు. అతనికి మరోసారి బ్యాలెట్ ఇస్తారు.

ఓటు వేసేందుకు మరోసారి వెళ్లేటప్పుడు అతనితో పాటు పోలింగ్ ఏజెంట్‌ను తీసుకెళ్లి వారి సమక్షంలో ఓటు వేయిస్తారు. వేసిన ఓటుకు వచ్చిన స్లిప్‌కు తేడా ఉంటే ఆర్వోకు సమాచారం ఇచ్చి ఓటింగ్ ప్రక్రియ నిలిపివేస్తారు. వేసిన ఓటుకు, వీవీ ప్యాట్‌లో వచ్చిన స్లిప్‌కు తేడా లేకుంటే ఆ సమాచారాన్ని 17సీ లో నమోదు చేయడంతో పాటు ఏ అభ్యర్థికి ఓటు రికార్డు చేశారనే విషయాన్ని స్పష్టంగా రాస్తారు.

నాట్ టు ఓట్ :

ఒక వ్యక్తి పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి బ్యాలెట్ ఇచ్చిన తర్వాత ఓటు వేయనని అంటే అతని కోరిక మేరకు పీవో అతడిని బయటికి పంపిస్తారు. నాట్ టు ఓట్ అని రాసి ఆ ఓటును వేరే ఓటరుకు ఇస్తారు.